# సమస్య

"ఇక లేవండి, స్నానం చేద్దురుగాని. . . చీకటి పడుతూంది!"

రమణిచేసిన హెచ్చరిక చలానికి విన్పించినట్టు లేదు.

ఆఫీసునించి బయటపడగానే ఇంటికి వచ్చేస్తాడు చలం, రోజూ. డ్రెస్ మార్చుకొని వెళ్లినమేటుడ్లై సినిమాకో, సరదాగా షికారుకో వెళ్లటానికి కాదు, ఎప్పుడో ఉదయం తొమ్మిది గంటల ప్రాంతంలో తిన్న అన్నం జీర్ణించుకుపోయి ఆకలితో ఎకనకలాడే ఇంటిలో ఉన్న కాఫీనీళ్లు, పొసకొని మంట చల్లార్చు కోటానికి!

తోచ్చుకుపోయే పిడివాకిలి. తలుపు తీస్తే లోపలి సంసారమంతా వీధిలో ఉన్నట్లే ఉంటుంది. అందుకని తలుపు వేసేసే ఉంటుంది. ఒక్కటేగది. దానికి ఒకవైపుగా అద్దె భాగాలున్నందువల్ల కిటికీలు లేవు. గాలి ఆహ్వానించటానికి తలుపు తెరిచి ఉంచకపోయినా కిటికీలైనా లేనందుకు కించపడి, గాలి ఆ గదిలోకి వచ్చే ప్రయత్నం చెయ్యదు. గదివెనక చిన్నవసారా. దానికి కొద్ది అడుగుల దూరంలోనే ఇంటిహద్దుగోడలు. వంట అక్కడే, స్నానపానాదులు అక్కడే, గాలికి ముఖం వాచి కూర్చోవాలన్నా అక్కడే!

దాదాపు రెండు మైళ్ళ దూరాన ఉన్న ఆఫీసునించి గబగబా అంగలేసుకుంటూ ఆ అద్దె ఇంట్లోకి వచ్చి తిన్నగా ఆ పెరడులోకి వెళతాడు, చలం. అక్కడ వేసిఉన్న తన తండ్రి హయాంకి చెందిన పాతకొయ్య పడకకుర్చీలో ఉసురోమంటూ వాలిపోతాడు. ఓ గానులో మంచినీళ్ళు, మరో గ్లాసులో నీళ్ళులాంటి కాఫీ తెచ్చి ఇస్తుంది రమణి. మంచి నీళ్ళ రెండు మగాడు గుక్కలలో తాగివేసి కాఫీకూడా అలాగే తాగివేయగలిగినంత ఆకలితోఉన్నా, వేడివల్ల కొద్ది కొద్దిగా చప్పరిస్తాడు. తరవాత కొంతసేపటిదాకా అందులోనించి లేవడు. అప్పటికిగాని అతని అలసట, నీరసం తగ్గవు. ఆ తరవాత స్నానానికి లేస్తాడు. అప్పటిదాకా రమణి అతని పక్కనే మౌనంగా చేతిలో లైబ్రరీ పుస్తకంతోనో, ఏదైనా మాట్లాడుతూనో కూర్చుంటుంది.

సమాధానం రాక రమణి పుస్తకంనించి చూపు మరల్చి అతని ముఖంలోకి చూసింది. చూస్తూనే నిర్ఘాంతపోయింది. అతని కంటిచివరలనించి జాలువారు తున్న కన్నీటిని చూసి ఆమె హృదయం ఆశ్చర్యంతో, భయంతో ఒక్కసారిగా ఆగిపోయినట్లనిపించింది! ఆందోళనతో అతని చేయి పట్టుకుని కదిపింది.

కొంతమంది కావాలనుకున్నా అదృష్టం వాళ్ళను వరించదు. అది వరిస్తానన్నా వద్దనేవాళ్ళు కొంతమంది. కొన్ని రకాల అదృష్టాలకు మూలం అవినీతి. కానీ నీతి, నిజాయితీ కల వ్యక్తి పొందే ఆనందంలో శతాంశంకూడా అవినీతిపరునిలో తని పించదు! ఇది సత్యం!

"ఏమండీ, ఎందుకు కన్నీళ్ళు పెడుతున్నారు! ఏం జరిగింది?"

చలంలో అప్పటికీ చలనం లేదు. రమణి గుండెలు వేగంగా కొట్టుకోసాగేయి. "ఏమండీ!" అని దగ్గరగావే పిలిచింది మళ్ళీ.

ఉలిక్కిపడి చూసేడతను.

"చెప్పండి, ఏమైంది! కన్నీళ్ళేమిటి?"

చటుక్కుని అతను చేత్తో కళ్ళు, చెంపలు తుడుచు కున్నాడు. వేళ్ళకి తడి తగిలింది అతనికీ విస్మయం కలిగింది!

"అబ్బే, ఏం లేదు రమా! . . . ఇవాళ ఎండ ఎక్కువగా ఉందేమో కళ్ళు మంటలు పుడుతూంటే గట్టిగా మూసుకున్నాను. . . నీళ్ళు కారాయేమో. అంతే!"

అలా చెప్పి రమణిని మభ్యపెట్టాలని ప్రయత్నించేడు గాని, నిజం తెలిసిన తన మనసుని ఎలా మభ్యపెట్టుకో గలడు?

తను కన్నీళ్ళు కార్చేడా! కాదు. తనకి తెలియకుండానే కారిపోయేయి. అదే తనకీ ఆశ్చర్యంగా ఉంది. బాల్యం గడిచిన తరవాత జీవితంలో తను ఎప్పుడూ కంట తడి పెట్టలేదు. మనసు విరిగి భవిష్యత్తు అంధకారంగా తోచిన సంఘటనలు జరిగినప్పుడు కూడా!

తన భవిష్యత్తుపైన ఎన్నో ఆశలుండేవి సాహిత్యంలో ఉన్నతశిఖరాలు అధిరోహించాలని, గొప్పరచయితలలో ఒకడుగా భాసించాలని! అందుకే ఇంటర్మీడియట్‌లో సాహిత్యం తన అభిమానవిషయంగా తీసుకొని ఉన్నత శ్రేణిలో కృతార్థుడయేడు. కాని తరవాత ఏం జరిగింది?

తన తండ్రి వ్యాపారి. ఆయన చిన్నతనంనించి

**ఆర్. కె. కటారి**

ఆదే పనిచేస్తున్నందువల్ల కూస్తు చెప్పగలిగాడు. పని చేయలేకపోయేడు. కుటుంబాపోషణారమ్మింక అయన అర్ధాన ఆగిపోయింది. వేరే ఆస్తిలేదు తనా పెద కుమారుడు. ఇంకా తమ్ముళ్ళు, చెల్లాయిలు ఉన్నారు. కుటుంబం పస్తులుండవలసిన దీనావస్థలో పడిపోయింది. కుటుంబరక్షణ కోసం తన ఆశలు చంపుకొని ఏదో దొరికిన ఉద్యోగంలో చేరక తప్పలేదు. కోర్కెలు ఫలించక, ఆశలు ఎండమావులై లేవాక మామూలు గుమాస్తాగా జీవితం ప్రారంభించటానికి ఆఫీసుగడప అడుగు పెట్టిన క్షణాన తన కళ్ళలో కన్నీటికడలి పొంగింది. కాని చెలియలికట్ట దాటని సముద్రంలాగే, ఒక్క బొట్టు కన్నీటినైనా కనుకొలకులనించి బయటికి జారనివ్వలేదు!

మరి కొద్ది మాసాలకే తన జీవితానికి తీరని విఘాతం కలిగింది! ఆఫీసులో పనిచేసుకుంటున్నప్పుడు తండ్రికి గుండెనెప్పి వచ్చి ఆస్పత్రిలో చేర్పించేరని కబురందితే పరిగెత్తుకుంటూ వెళ్ళేడు. సజీవంగా తన తండ్రిని చూడటానికి బదులు ఆయన మృతదేహాన్ని చూడవలసి వచ్చినప్పుడు ఆయన శవంచుట్టూ చేరి తల్లి, తమ్ముళ్ళు, చెల్లాయిలు హృదయవిదారకంగా విలపిస్తున్నప్పుడు తన గుండెలేకరిగి కళ్ళనించి ప్రవహించబోయేయి. అయినా, అప్పుడు కూడా, తను దిగజారిపోలేదు! ధైర్యాన్ని కోల్పోలేదు. కన్నీళ్ళు కార్చలేదు! దుఃఖాన్నంతా గరళంలా కంఠంలో దిగమింగి అందర్నీ ఓదార్చగలిగేడు. అంతటి ఆఘాతానికీ తట్టుకోగలిగేడు!

కాని. . . కాని. . . ఈ రోజేమిటి? తనంత ధీరుడై పోయేడు! తన విగ్రహం చెదిరి పిడ్డేదా?

"మాట్లాడరేమండి? మీలో మీరే బాధపడతా! ఏమైందో చెప్పండి?"

రమణి ముఖంలోకి చూసేడు, చలం. సజల నయనాలతో దీనంగా తనని అర్థిస్తున్నట్టుగా చూస్తోంది. రమణిని ఆ రూపంలో చూడలేక పోయేడు. తన బాధని తనలోనే దాచుకోలేక బహిరంగ పరిచి రమణినికూడ బాధ పెట్టేడు. ఎంత పొరపాటు జరిగింది! రమణి వట్టి మనిషి కాదు. గర్భవతి! ఆమె మనసు ఎటువంటి బాధకు, భయానికి గురి కాకూడదు!

ఆ ఊహ రాగానే చలంలో చైతన్యం కలిగింది.

"ఏమీలేదు, రమా! ఉంటే చెప్పనూ. . .శీ!"

ఆ ప్రస్తావన మార్చటానికి ప్రయత్నించేడు.

"కాదు. మీరెందుకు బాధ పడుతున్నారో నాకు తెలుసు. ఉదయం జరిగిన విషయానికేగా? . . . నా కేదో చేయలేకపోతున్నారని బాధపడకండి. దేవుడిచ్చిన దానితోనే తృప్తిపడదాం. కాని. . . . మీ రిలా ఉంటేమాత్రం నేను భరించలేను!" అని వంగి కుర్చీ చేయిమీద ఉన్న చలం చేతిపైన చెంపఆన్చి పెట్టుకుంది.

తన మనసులోని విషయం రమణి సరిగానే గ్రహించింది. ఉదయం జరిగిన సంఘటన తన మనస్తాపానికి కారణం కావచ్చు! కాని అదొక్కటే కాదు. కొన్నేళ్ళుగా తన అంతరంగంలో వేధిస్తున్న సమస్యలకి ఇది పరాకాష్ఠ మాత్రమే!

రాత్రినించీ రమణికి గుండెనెప్పి వస్తున్నదట! ఉదయం ఆస్పత్రికి తీసుకువెళ్ళేడు. లేడీడాక్టర్



పరీక్ష చేసి తనని పిలిచి, ఉగ్రురాలై చిన్నపిల్లవాడిని పెట్టినట్టే చీవాట్లు పెట్టింది. రమణి చాలా బలహీనంగా ఉందట! ఇలాగే ఉంటే ముందు ముందు తల్లికీ బిడ్డకీ ప్రమాదమట! అంతవరకయితే తనింత బెదరిపడి ఉండేవాడు కాదు. నమ్రతగా అంతవరకూ ఆవిడ చెప్పినవన్నీ ఆలకించేడు. తరవాత, ఆమె చుట్టూ ఉన్న మరి కొంతమంది లేడీడాక్టర్ల సమక్షంలో విసురుగా, కోపంగా అన్నమాటలు వింటున్నప్పుడు తన హృదయం ఎంత అవమానభారంతో కుంగిపోయిందో! తన జీవితంలో ప్రప్రథమంగా ఎదుర్కొన్న అనుభవం!

"కేవలం మందులతో అన్ని జబ్బులూ నయం కావండీ! అవైనా ఇక్కడున్నవేవో ఇవ్వగలం. మిగతావి మీరు తెచ్చుకోవలసిందే! బలమైన ఆహారం ఇవ్వందే ఏం లాభం లేదు. ఎన్నిసార్లు చెప్పినా అవి మాత్రం చేయరు. అదేమంటే మాటిమాటికీ ఇక్కడికి పరిగెత్తుకు రావటం తెలుసు! ఏం చేయాలో చెప్పగలం కాని చెప్పినవన్నీకూడా తెచ్చి ఇవ్వగలమా?. . . జబ్బులు నయం కమ్మంటే ఎలా అవుతాయ్?"

ఆ క్షణంలో అక్కడే ఏడ్చేసేవాడేమో తన నిస్సహాయతకి! తన సమస్యలు ఆమె కేం తెలుస్తాయి?

రమణికి గుండెనొప్పి రావటం ఇది ప్రథమం కాదు! ఇప్పటికి నాలుగైదు సార్లు వచ్చింది. ప్రతిసారి ఆస్పత్రికి తీసికువెళ్లుతూనే ఉన్నాడు. బలమైన ఆహారం ఇవ్వాలని వాళ్ళు చెబుతూనే ఉన్నారు. తను ఊకొడుతూనే ఉన్నాడు. కాని ఏం చేయగలిగేడు?

తన జీతంతో పోల్చుకున్నప్పుడు పెద్దమొత్తమే ఇంటిఅద్దెకింద పోతూంది. ఆ ఇంట్లో ఇద్దరు ఉండటానికే ఇబ్బందిగా ఉంది. తల్లిని, తమ్ముళ్ళని, చెల్లాయిలని తెచ్చి ఉంచుకొనే వీలులేదు. ఉన్నా జీతం చాలదు. వానిద్దరూ అంటే కలో గంజో తాగి ఉండగలరు. అందరూ వాళ్ళంతా స్వగ్రామంలోనే ఉంటున్నారు. వాళ్ళకి విధిగా కొంతడబ్బు పంపాలి. తను పంపే డబ్బు వాళ్ళకి ఏమూలకూ చాలదు కాలక్షేపం ఎలా చేస్తున్నారో అది వాళ్ళకే తెలియాలి! వాళ్ళు డబ్బుకోసమే భయపడి స్వగ్రామానికి వెళ్ళి ఎన్నాళ్ళయిందో!

ఇగలా డబ్బుతో నెలసరి పద్దులు పోతే బొటాబొటిగా ఇంటివెచ్చాలు తెచ్చుకోగా మిగిలేది

చిల్లర! ఇక పాల మొదటినించే పైఖర్చులకి యోచన లేదు. అవి దొరకనప్పుడు అవసరాలు అణుచుకోవటమే తనకి చేతనైన పని!

తనురోగి ఎప్పుడూ రమారోజులనుంచిప్పుడు కరవైనవాహారం పెట్టగలడా? రోజూ పాలు, పండ్లు మొదలైన ఆహారం ఇవ్వాలంటే ఎంతవుతుంది? తనలాంటివాడికి జీవితాంతంలో ఏ ఒక్కప్పుడైనా అలాంటి ఆహారం తినగలిగే పరిస్థితి వస్తుందా?

ఈ సమస్యలన్నీ వాళ్ళకేం అర్థమవుతాయ్? అర్థమైనా వాళ్ళువాళ్ళుగా చేయగలిగిందేముంది? వాళ్ళ పని వాళ్ళు నిర్వహిస్తున్నారు. వాళ్ళు పదేపదే చెప్పినవేవీ, చెప్పినవన్నీ చేయకపోతే విసుగు, కోపం కలగటం సహజం! ఇదంతా తన స్వీయజాతకం! ఒకళ్ళ ననాలని లాభమేముంది?

"స్నానానికి నీళ్ళు పెట్టేను, లేవండి"

చలం ఆలోచనా ప్రవంతికి ఆనకట్ట పడింది.

కుర్చీలోంచి పైకిలేచి చూసేడు. వేడినీళ్ళుకాగు రమణే మోసుకువచ్చి పెట్టింది. అతనికి బాధ కలిగింది. రమణికి పెద్ద పెద్ద బరువులు మోయకూడదని తనే కాగుతెచ్చి పెట్టుకొనేవాడు, రోజూ. ఇంట్లోకి అవసరమైన నీళ్ళన్నీ కూడా దగ్గర్లోఉన్న పంపునించి తనే తెచ్చేవాడు. ఆలోచనా సుడిగుండంలో పడి ఇదంతా గమనించలేదు ఈ రోజు. ఛ! ఇదేమిటి? పరిసరాలు గమనించనంత ఆలోచనా విముఖుడైపోతున్నా డేమిటి?

తొర్లాపిప్పి వంకీకి తగిలిస్తూంటే, జేబునించి రెండు పదిపైసల నాణేలు కిందపడి ఘల్లుమని శబ్దం చేసుకుంటూ గదిమూలకి దొర్లిపోయేయి. అవి చేసిన శబ్దం చలం చెవులకి మామూలు నాణేల శబ్దంలాగ వినిపించలేదు. "మమ్మల్ని రెండు రోజుల్నించి నీ జేబులోనే బంధించగలిగేవు! కాని ఇప్పుడు తప్పించుకొంటున్నాం, చూసేవా?" అని పరిహాసిస్తూ గలగల నవ్వినట్టుగా తోచింది. చలం ముఖం ముడుచుకు పోయింది.

నిజమే! ఈ రోజు ఇవన్నీ యివ లేదు. ఇంతవరకు రేపటి ఖర్చై రూపాయల అప్పులో రెండు రోజుల క్రితం మిగిలిన శేషం ఇరవై పైసలు! మరలా జీతం ఇచ్చేరోజు వచ్చేవరకూ ఉంచుకుందామనుకుని ఏ అత్యవసరం, ఆ భయంతో ఈ ఇరవై పైసలు పైని ఉపయోగించలేకపోయినా అనే ఒక గొప్ప నిధిలాగ జేబులో జాగ్రత్తగా దాచేడు, సాయంత్రం వేళ ఎండలో పడి వచ్చేటప్పుడు గొంతు పిడచ కట్టుకుపోతున్నా కనీసం సోడా తాగటానికైనా మనస్కరించక!

తన ఆర్థిక దుస్థితి తల్చుకుంటూంటే చలానికి మనసారా ఏడ్చేయాలనే కొత్త అనుభూతి కలుగుతూంది.

మొదట్లో ఉదయంపూట భోంచేసేలోగా కాఫీ తాగేవాళ్ళు. కాని పాలధర విపరీతంగా పెరిగిపోయి ఖర్చు తగించే పద్ధతులలో ఒకటిగా పొద్దుటి కాఫీకి పాలు తీసుకోటం మానేసేరు. ఒకసారి తొమ్మిదిన్నరకి భోంచేసి ఆఫీసుకి వెళతాడు. మధ్యాహ్నానికే బాగా ఆకలి వేస్తుంది. లంచ్ టైంలో తోటి గుమాస్తాలంతా కాఫీటిఫిన్లకి కేంటీన్‌కి వెళతారు. తనూ ఒకప్పుడు వెళ్ళేవాడు. ఇప్పుడు లేదు. అందరూ వెళ్ళిపోయాక కడుపునిండుగా మంచినీళ్ళు తాగుతాడు. తను కేంటీన్‌కి వెళ్ళటం మానేసినందుకు ఫ్రెండ్స్ రకరకాలుగా వ్యాఖ్యానాలు చేసేరు. కాని నేటికి పట్టించుకోని స్థితికి తనెప్పుడో చేరుకునేడు. ఆఫీసు వదలగానే ఒక్క నిమిషంకూడా వృథా చేయకుండా చకచక నడుచు కుంటూ ఇంటికి వచ్చేస్తాడు.

తనిప్పుడు సినిమాలు అడపాదడపా చూస్తున్నాడని చెప్పుకోలేకన్నా అసలు మానేసేడంటేనే నిజం ఒప్పుకున్నట్టు ఉంటుంది. తనికీగాని రమణికీగాని సిల్కుబట్టలంటూ లేవు. శరీరంపైన ఆచ్ఛాదన కోసంగా అన్నీ చవకబారు నేతబట్టలే. అవైనా రెండేసి జతలు! అవి పూర్తిగా చిరుగులు పడితేగాని ఏ పండగఅద్వాన్నుతోపో ఒకటే అరా వాటి స్థానంలో కొత్తవి వచ్చేది!

తాము తిండికాదలు సర్వసాధారణంగా వస్తాడి, చారు. ఉద్యోగులస్టోరులో దొరికే ముతకబియ్యపుఅన్నం ముందు కూర్చుంటే తనకెప్పుడూ ఆస్పత్రిలో దిక్కుమాలిన రోగులకి పెట్టే దిక్కుమాలిన అన్నం గుర్తుకు వస్తుంది! అంతకిమించి మంచి బియ్యం తను కొనలేడు. అందుకని అన్నం బాగోగుల గురించిన ఆలోచన ఎప్పుడో దూరం చేసుకున్నాడు.

ఇక పిండివంటలు తన తండ్రి చనిపోకముందు తమ కుటుంబంలోనూ, తన వివాహమైన కొత్తలోనూ తినటమేగాని మళ్ళీతిన్న జ్ఞాపకం లేదు! పండుగ పుణ్యదినాల్లోనూ గట్టిపప్పు, బంగాళాదుంపలవేపుడు, పులుసు ఇవి స్పెషల్సు! ఆ మాత్రం చేసుకోగలిగితేనే పండగ బ్రహ్మాండంగా చేసుకున్నట్టు.

ఛీ! ఇదేమి జీవితం! ఒక సరదాలేదు. సుఖం లేదు. యాంత్రికజీవితం! అందులోనూ క్రమం లేదు. గాడి తప్పకుండా చివరికంటా సాగిపోతుందన్న నమ్మకం లేదు. దినదిన గండం! తన అంతస్తు సంఘంలో అటు ఉన్నతమూ కాదు, ఇటు నీచమూ కాదు. మధ్యస్థం! త్రిశంకుస్వర్గం! కూలినాలీ చేసుకొనేజనం లాగ జీవితాన్ని విరక్తంగానూ గడపలేడు. ఉద్యోగుల హోదాతో! తూగలేడు!

"ఈ జీవితం చాలాకాలంనించి అనుభవిస్తున్నదే! ఈ రోజే కొత్తగా అనుభవిస్తున్నట్టుగా బాధపడుతున్నారేం? మీరు అన్నం ముందు కూర్చుని పది నిమిషాలైంది! పోనీ ఈ ఒక్క పనీ ముగించివేస్తే తరవాత మీ

మా మంచి కొత్త శీర్షిక

# మరపురాని జంటలు

ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా ప్రజలలో అపార కుతూహలాన్ని ప్రేరేచిన కొన్ని "జంట"లను గూర్చి సుస్మితంగా వివరించే వ్యాసపరంపర.

తొమ్మిది వారాలు వరుసగా నడిచే ఈ కొత్త శీర్షిక ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో త్వరలో ఆరంభం కానున్నది.

— ఎడిటర్


## ఉబ్బసానికి మూలిక

ఉబ్బసాన్ని నివారించే ఒక మూలిక (వేర్ల వాటిక) శ్రీ కేశవ్ మోహన్ లాల్ వద్ద లభిస్తున్నది. సిండి గవర్నర్ వార్తపత్రికలు, సుప్రసిద్ధ రాజకీయ, సాంఘిక నాయకులు అయిన కీ. శే. శ్రీ శంభునాథ్‌గారి కుమారుడు. శ్రీ శంభునాథు ఈ మూలిక ఒక సన్యాసివద్ద ఇప్పించగా, వీరు దీనిని 40 సంవత్సరాల పైబడి ఉచితముగా పంచిపెట్టిరి. శ్రీ శంభునాథ్ గారికి వారి స్వార్థరహిత సేవకు ప్రజాభిమానం లభించింది. వీరు ఈ కాలిన తన కుమారునికి ఇచ్చి గంధ సన్యాసాశ్రమము స్వీకరించిరి. ఇప్పుడు వీరి కుమారుడు దీనిని కొనసాగిస్తూ ఈ మహాత్మ్యానికి సాక్ష్యంచూపుటకు ధనికులు, బీదలనుండుటకు విడిచి పేరున్నారు. దీర్ఘకాలంనుంచి బాధపడుతున్న రోగులలో అనేకమంది ఉబ్బసరోగులు ఈ మూలిక మూలాన మోతాదు మాత్రమే తీసుకొని నివారణపొందారు. ఉబ్బసంతో బాధపడేవారు ఈ మూలిక కొరకు దయచేసి ఇంగ్లీషులో వ్రాయండి:

**SRI KESHAV MOHAN LAL**
Jorabagan Park, West
5, Haralaldas Lane,
CALCUTTA-6 (INDIA).

ప్రకటించినవారు:

బాబా శ్రీ శంభు సేవాకేంద్ర

ఉబ్బసంతో బాధపడేవారికి సాయపడటానికి గాను డాక్టరు, వైద్యనిలయాలతో పాటు లోగడనుంచి చందాలతో ఉచితంగా బాధపడు వారి మేలుకొరకు ఏర్పడిన బెంగాల్ సొసైటీస్ రిజిస్ట్రేషన్ ఆక్టు 1961 క్రింద బాబా శ్రీ శంభునాథ్ సేవాకేంద్ర.

ఆలోచనకి అంతరాయం కలిగించే అవసరం నాకుండదు..."

తలెత్తి చూసేడు. పరిహాసం మేళవించి అంటున్న రమణి ముఖంలో చిరునవ్వు మెరుస్తూంది. ఆ చిరునవ్వే తన పాలిటి వరప్రసాదం. ఇన్నాళ్ళూ కష్టాలు అనుభవిస్తున్నా, ఆ సంగతి ఆలోచనలోకి రాకుండా చేయగలిగింది ఆ చిరునవ్వే! కష్టంలోనూ నవ్వించగల నేర్పూ, విషాదాన్ని దూదిపింజెలాగ ఊదేయగల ఓర్పూ రమణిలో ఉండబట్టే తనిన్నాళ్ళూ సంసారనావని నెట్టుకు రాగలిగేడు. ఆ గుణాలే రమణి సాహచర్యంలో తనూ అలవర్చుకో గలిగేడు.

భోజనం ముగించి నిద్ర కుపక్రమించేడు చలం. కాని నిద్రాదేవి తన ఒడిలో చేర్చుకో నిచ్చగించ లేదు. రమణి అన్నమాటలు గుర్తు వచ్చేయి. నిజమే. తను ఈ దుర్భరజీవితం అనుభవించటం కొత్తేమీ కాదు. కాని, తను బాధ పడుతున్నది అందుకు గాదు. తిన్నా తినకపోయినా సంతోషంగానే కాలం గడిపేరు. కాని ఇప్పటి పరిస్థితి వేరు. రమణి ఒక్క వ్యక్తి మాత్రమే కాదు. తనలో మరో ప్రాణం వృద్ధి చెందుతూంది. పసికటిలాగ ఆహారాన్ని గురించి, ఆరోగ్యాన్ని గురించి అశ్రద్ధ చేయటానికి వీల్లేదు. పుష్టికరమైన ఆహారం ఇవ్వాలి. బరువైన పనులు చేయించకుండా విశ్రాంతి ఇవ్వాలి. కాని తనకా స్తోమతేది?

ఇవన్నీ జరిగేది ఎలా? ఇదే తన మనసుని అనుక్షణం తొలుస్తున్న సమస్య! ఇదే తన ఆలోచనలో కొత్తగా ఉద్భవించిన ఆరాటం! దీనికి పరిష్కారమార్గం ఏమిటి?

ఆ క్షణంలో ప్రకాశం గుర్తుకి వచ్చేడు. తని చెవిలో ఎప్పుడూ నూరిపోసే ఉద్బోధకూడ గుర్తుకి వస్తుంది.

"ఒరేయ్, చలం. కొంతమంది కావాలనుకున్నా అదృష్టం వాళ్ళని వరించదు. అది వరిస్తున్నా వద్దనే వాళ్ళు కొంతమంది. ఏలాటి వాళ్ళు!.. నా పాపురంగా! నీ సీట్లో గనక నన్ను వేస్తేనా రెండేళ్ళలో దాబా కట్టించనూ్రా! నువ్వు వట్టి చేతకానివాడివి. మరీ అంత మడిగట్టుకు కూర్చుని దరిద్రం అనుభవించకపోతే పోనీ అవసరాలకన్నా కొంతనెయ్యి తడిచేసుకోగూడదూ?" అని చెవి దగ్గిర ఇల్లు కట్టుకొని నాగుతూండేవాడు.

వాడన్నది అబద్ధం కాదు. తన సీటు అలాంటిది. బిల్లుసీటు! కొన్ని వేల రూపాయల బిల్లులు తన చేతిమీదుగా పోతూఉంటాయి. ఎవరికీ అపకారం చేయని కొన్ని కొన్ని పొరపాట్లు గమనించి పట్టించుకోకుండా, శ్రద్ధ తీసుకొని కాస్త త్వరగా బిల్లులు పాస్‌చేసి ఇస్తే తనకి కొన్ని వందలలోనే ప్రతిఫలం ముట్టుతుంది, కావాలనుకుంటే. తను అడగనవసరం లేదు. వాళ్ళపనికాగానే వాళ్ళే మర్యాద మనుషుల్లాగా ఇవ్వజూపుతారు. తనకి ముందు ఆ సీట్లో పనిచేసిన వ్యక్తి మూడు సంవత్సరాలలో నిజంగానే రెండెకరాల మాగాణి కొన్నాడు!


కాని తన ఆశయం వేరు. ప్రభుత్వం నిర్ణయించిన వేళల్లో ప్రభుత్వానికి చెందినవాడే తను, అందుకు ప్రభుత్వం ఇచ్చే జీతానికి మించి ఒక్క పైసా పైన రూపంలో గడించినా, అది సంపాదించటానికి నేర్పున్న చూపెట్టినా, దాని కెన్ని పేర్లు పెట్టినా, అది లంచమే! తనెంత దరిద్రం అనుభవించినా, తన జీతానికి మించి పైసా ఎక్కువ తీసుకొనే నైతికమైన హక్కు తనకిలేదు. అందుకే తను ఎవరి సిఫార్సులు వినేవాడు కాదు. రూల్సు ప్రకారం బిల్లులు చెక్‌చేసి తనకి కావలసినంత వ్యవధి తీసుకొనిగాని పాస్ చేయడు. అప్పటికీ చాలామంది తనకి ఎక్కువగానే ముట్టజాపేవాళ్ళు. కాని తను కఠినంగా నిరాకరించేవాడు. తన నియమనిష్ఠ అందరికీ అర్థమయేక ఇప్పుడెవరూ తన వద్ద పేరు. అందుకే తన విషయం తెలిసినవాళ్ళు 'ధర్మరాజ'ని చెప్పుకుంటారు. అంత మంచిగా తను ఒకరి దృష్టిలో చెప్పుకోబడటం ఎంత ఆనందాన్ని, తృప్తిని ఇస్తుంది! ఆ మంచితనం పొందడా జీవితానికి?

ఈ మాట ప్రకాశంతో అంటే వాడు బిగ్గరగా నవ్వి తరువాత తీవ్రంగా అనేవాడు.

"వాళ్ళనటానికేం? వాళ్ళ పబ్బం వాళ్ళు గడుపుకొని నిన్ను ధర్మరాజంటారు. హరిశ్చంద్రుడంటారు! పోటేనా ఏంగా! . . . ఆ బిరుదులు నీకు కూడు పెడుతున్నాయిరా? మధ్యాహ్నంపూట కాఫీకూడా తాగలేక కడుపు మాడ్చుకుంటుంటే ఆ బిరుదులే నీ ఆకలి తీర్చుతున్నాయేమిరా? నీ పెళ్ళానికి తినడానికి ఏదైనా తెచ్చుకోకుండా ఫ్యానుకున్న అదీ కోరాగిద్ద తెచ్చుకొని ఉన్నంటే, ఆ కష్టాన్ని ఆ బిరుదులే నీ పరువు కాపాడుతున్నాయిరా? పోరా, ఎందుకు చెప్పకూడదు ఈ ధర్మసూత్రాలు . . . సర్వం కలుషితం, సర్వం చేదుగా మారిన ఈ రోజుల్లో మంచితనా నెవడురా చూసేది? నువ్వు నిజాయితీగా ఇన్నేళ్ళనించి ఉద్యోగం చేసినందుకు ప్రభుత్వం మెచ్చి నీ కొక అవార్డు ఇచ్చిందా? ఇచ్చిందిరా? నీ ముందు చేసినవాడు గుళ్ళు గోపురాలు మింగి పట్టికేగా ... ప్రభుత్వమే ఏదైనా శిక్షించిందిరా? నీ చాదస్తం కనిపిస్తే, లోకం పోకడ ఈ మాత్రం తెలుసుకోకపోతే నష్టపడతావు! ప్రభుత్వాన్ని ఎదిరిస్తే మనం అధర్మంగా ... కాపాడు వాళ్ళ ... ఉంటే నీకేమయింది ... ! . . ఎప్పటికైనా నువ్వు మారాలిరా. లేకపోతే ఈ లోకంలో బతకలేవు!"

ఈ మాటలు అన్నప్పుడూ అర్థం చేసుకోలేదు. కాని ఈ రోజు ఎందుకో ప్రకాశం చెప్పిన ప్రతి మాటా సత్యంగానే తోస్తున్నది. లోకం పోకడ తనకి తెలియక కాదు! తానొక సదాశయానికి కట్టుబడ్డాడు. ఏ సదాశయమూ లేక బతికితే జంతువులానికీ, మనిషికీ వ్యత్యాసం, ప్రత్యేకత ఏముంటాయి? కాని తన సదాశయమే తనకి ఎదురు తిరుగుతున్నది ఇప్పుడు! అక్రమ పంథాలో నడిచేవాళ్ళకే జీవితంలో అన్ని అవకాశాలూ లభిస్తూ నిజాయితీగా బతకదలచిన వాళ్ళకి కనీసావసరాలుకూడా కరవై పస్తులుండే ఈ నిజాయితీకి విలువ ఏమిటి? విలువలు మారిన సమాజంలో మూర్ఖంగా ఒక నమ్మకాన్ని పట్టుకు వేలాడటం వివేకంలేని పనేమో!

ఇంతవరకు తన నిజాయితీ తనకి ఏం సాధించి పెట్టింది? ఏమీలేదు, దుర్భరదారిద్ర్యం తప్ప! తనేం అందలాలు ఎక్కకపోయినా తన జీవితం అతి సామాన్యంగా ప్రశాంతంగా సాగిపోతే చాలనుకునేవాడు. తన పిల్లలకి వాళ్ళకి జిజ్ఞాస ఉన్నంతవరకు విద్యాబుద్ధులు గరిపితే చాలు. కాని తనకి పూట గడవడమే కష్టమై పోతున్నప్పుడు పిల్లలనేం చదివించి వృద్ధిలోకి తేగలడు? తన తండ్రికి ఐశ్వర్యం లేకపోగా తన ఉన్నత విద్య సాధ్యంకాక ఒక గుమాస్తాగా బతుకీడుస్తూ ఉన్నాడు! రేపు తన పిల్లలూ తనకిమల్లే అధోగతిలో పడిపోవలసిందేనా? ఇటువంటప్పుడు తన నీతినిజాయితీ





# లూథర్ కింగ్

**కె. శివారెడ్డి**

వెళ్ళి ఒక మహోజ్జ్వల తార
తరలిపోయింది.
'మంచి'కి ఇంకా సమాధి
జరుగుతూనే వుంది.
మానవ మేధా తులాయంలో
జాత్యహంకారం గ్రుడ్లు
పెడుతూనే వుంది.
కాంతి నికుంజాలు పూస్తున్నా
చీకటితో 'కబాడీ'
ఆడుతున్నారు.
మార్టిన్ లూథర్ కింగ్ మరణం
మానవతని పరిహసించటం.
శాంతిని పిలుస్తూ
కాంతిని భుజించే
'ఓ అహింసాజ్యోతి'
మరణం మరణంగాదు
రవంతసేపు జాగృతికి
కుండలీకరణం. ★

గమ్యం ఏమిటి? తరతరాలుగా దరిద్రంలో మునిగిపోవడమేనా! పిల్లల క్షేమంకన్నా తన ఆశయమే గొప్పదా? పదాశయం పేరిట వాళ్ళని దరిద్రనారాయణులని చేయాలా? . . . వీల్లేదు! ఇప్పటికే తనజీవితం ఎంతో వృథాపరుచుకున్నాడు. ప్రకాశంచెప్పే మార్గమే తనకి అవశ్యం శరణ్యం!

ఇప్పుడు రమణి ప్రసవమయ్యేంతదాకా టానిక్కులు కొని మంచి ఆహారం ఇవ్వడానికి రెండు మూడు వందలైనా కావాలి. నిన్ననే ఒక కంట్రాక్టరు వచ్చేడు. అతని బిల్లుమొత్తం కొన్ని వేల రూపాయలు.. అభ్యంతరాలేమీ పెట్టకుండా రేపేపాస్‌చేసిఇస్తే నూరు రూపాయలిస్తానన్నాడు. కొత్తవాడేమో ఇంతదూరం తను మాట్లాడనివ్వక తెలియక గబగబా చెప్పేడు. పనితొందరలో తనేం మాట్లాడే వీలులేక 'చూద్దాం' అన్నాడు.

అవును. రేపే ఆ బిల్లు పాస్ చేయాలి. చిన్నచిన్న పొరపాట్లున్నా ఎవరూ పట్టించుకోరు. రేపే బిల్లు పాస్‌చేసి అతనిచ్చే డబ్బు కాదనకుండా తీసుకోవాలి. ఏదిఏమైనా రమణిఆరోగ్యానికి ఏ లోటూ రాకుండా చూడాలి. అక్కరకురాని, అర్థంలేని నీతినిజాయితీలకి ఇంటితో స్వస్తి! ప్రకాశం నువ్వే గెల్చేవు!"

* * *

అసంపూర్తిగా వదిలివేసిన కథచదివి కాగితాలు యథాస్థానంలో పెట్టిన శ్యామల మనసుకొద్ది క్షణాలు దిగ్భ్రమకి లోనైంది. ఏమిటీ! ఇదంతా తమ కథేనా? రాత్రి జరిగిన సంఘటనలని యథాతథంగా చిత్రించేరే!

తమ జీవితం అక్షరరూపంలో చదువుకోగా కలిగిన ఆనందానుభూతి ఎంతోసేపు నిలవలేదు శ్యామలకి. దాపరికం లేకుండా స్వజీవితాన్నే కథగా రాసుకున్నారంటే వారి మనసు ఈ జీవనవిధానంపట్ల ఎంతగా క్షోభించి ఉండాలి!

రాత్రి వారు ఒకటే ఆలోచనలతో సతమతమయ్యేరు. పడుకున్నారేగాని నిద్ర పట్టక అటు ఇటు కదులుతూనే ఉన్నారు. నీరసంగా ఉండి తనకి వెంటనే నిద్ర వచ్చేసింది. మధ్య రాత్రిలో ఎందుకో మెలకువ వచ్చిచూస్తే గదిలో వెలుతురు ఎక్కువగా ఉంది. తిరిగిచూస్తే వారేదో దీక్షగా రాసుకుంటూన్నారు. పైకి లేచివెళ్ళే ఓపిక లేక తను అలాగే మళ్ళీ నిద్రలోకి జారింది. ఉదయం వారు నిద్ర ఆలస్యంగా లేచి టైమైపోతూందని హడావిడిగా ఆఫీసుకి వెళ్ళేరు.

తన భోజనంకూడా పూర్తయి ఇల్లు సర్దేక, రాత్రి వారు రాసుకుంటున్న విషయం గుర్తు వచ్చి చూసింది. ఈ కథ రాసేరన్నమాట! ఎంతసేపు మేలుకున్నారో!

వారు కథలు రాస్తారని తెలుసు. కాలేజిలో చదివేటప్పుడు మేగజైన్లలో రాసేరు. పత్రికలలోనూ కొన్ని ప్రచురణ అయాయి. కాని వివాహమైన తరవాత మానేసేరు. కథారచన చేసేటంత వ్యవధి మనసు ఏకాగ్రతకి తగిన వాతావరణం లేక, గృహ సమస్యలు పట్టి పీడిస్తూంటే వారు రచనా వ్యాసంగం అప్పుడేసేరని తెలుసుకుంది. కాని తీవ్రవేదనకూడా హృదయాన్ని కదిలిస్తే కథలు రాయించగలదా!

అయితే ఈ కథం నిర్ణయమే వారి నిర్ణయమా! వారు మనసు మార్చుకున్నారా? రేపే అంటే ఈ రోజే తన ప్రాణప్రదంగా ఎంచుకుంటున్న ఆశయాన్ని విడిచిపెడుతున్నారా?

ఎందుకో శ్యామలకి, తామెంత నిక్కష్ట జీవితం అనుభవిస్తున్నా కలగనిబాధ వారు ఆశయాన్ని విడిచిపెట్టబోతారని నిర్ణయించుకున్నారన్న విషయం తెలియగానే [illegible] కలిగింది!

[illegible] కుంటారా? ఒకవేళకథాగమనం కోసమే అలారాశారేమో? కాని కథంతా తమ యథార్థజీవితమైనప్పుడు ఇది మాత్రం ఎందుకు కాకూడదు?

సాయంత్రం వస్తారు. చేయకూడని పని చేశానన్న ఆవేదన, నిస్పృహ, లజ్జాభారాలతో ఇంటో అడుగు పెడతారు. వారిని ఎలా ఎదుర్కోవాలి! ఏమని పలకరించాలి! ఎలా ఊరడించాలి! శ్యామల మనసు మనసులో లేదు!

* * *

సాయంకాలమైంది. వాతావరణం చల బడింది. ఎండతీక్ష్ణతకి నీరసించిన ప్రకృతి తిరిగి చైతన్యపూరితమైంది.

శేఖర్ తలుపు తట్టేడు. లోపలున్న శ్యామల గుండెలు ఎన్నడూలేని వింతఅనుభూతితో రుుల్లుమన్నాయి. తొట్రుపాటుతో వెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా ఉన్న శేఖర్ ముఖంచూసి విస్మయం చెందింది. అతని ముఖంలో తనూహించిన భావాలేమీ లేవు. ప్రసన్నంగా చిరునవ్వు నవ్వుతూ లోనికి వచ్చేడు. తాపీగా నడిచి వెళ్ళి వాలుకుర్చీలో కూర్చున్నాడు. శ్యామలకి అయోమయంగా ఉంది. ఏమిటి! వారాడబ్బు తీసికోలేదా?

అలవాటు ప్రకారం మంచినీళ్ళు, కాఫీ తెచ్చిఇచ్చింది. శేఖర్ నవ్వుతూ అన్నాడు.

"ఇవాళ కాఫీ... హోటలులో తాగేను శ్యామలా! అయినా నీ చేతిమీదుగా చేసిన కాఫీ ఎన్నిసార్లైనా తాగగలను" అంటూ అందుకున్నాడు.

శ్యామల మనస్సు అతని చిరునవ్వు చూసి పరవశించింది. అంత సంతోషంగా ఉండటం వారి నెన్నాళ్ళకి చూసింది! కాని. . . ఈ సంతోషానికి కారణం గుర్తు తెచ్చుకొనేసరికి ఆమె మనసులో ఏదో కలుక్కున గుచ్చుకున్నట్లనిపించింది. వారు బయట కాఫీ తాగి ఇంత సంతోషంగా ఉన్నారంటే డబ్బు చేతికంది ఉండాలి! వారా డబ్బు తీసుకున్నారా?

"శ్యామలా, నీకు తెలియకుండా నేనొక పని చేశాను! క్షమిస్తావుగా?" లీలగా శేఖర్ ముఖంలో విచారం తొంగిచూసింది.

శ్యామల అనుమానం, ఉత్కంఠ నివృత్తి అయేయి. వారాడబ్బు తీసుకున్నారు! అందుకే లోలోపల మథన పడుతూ సహజంగా ఉండటం కోసం నవ్వు తెచ్చిపెట్టుకున్నారు... అయినా వారిని తను క్షమించటమా ఎంతమాట! అంత ధర్మనిరతి కలవారే ఇలా దిగజారిపోయేరంటే అది పరిస్థితులతప్పు! మరెవరిదీ కాదు.

"అంత మాటనకండి. మీ మనసు నాకు తెలుసు. మీరేం చేసినా నా కిష్టమే!" అసలే మనసులో మథన పడుతున్న శేఖర్‌బాధని ఉపశమింపచేయాలని అనునయంగా అంది.

శేఖర్ మరింత విచారంగా అన్నాడు.

"పరిస్థితులు నన్నింత హీనస్థితికి తేవటం నా దురదృష్టం, శ్యామలా! అయిష్టంగానే [illegible]! . . చేస్తున్నంతసేపూ చేతులు వణికేయి! . . నీ కోసం మనకి పుట్టబోయే పాపకోసం. . . పెళ్ళికి మీ రిచ్చిన చేతిగడియారం అమ్మేసేను! . . ."

శ్యామలముఖంలో [illegible] విచారించు శేఖర్!